# విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకుడికి పీహెచ్‌డీ

చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ లా అండ్ మేనేజ్‌మెంట్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగానికి చెందిన ధూళిపాళ్ల విజయకృష్ణకు విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగంలో పీహెచ్‌డీ పట్టా అందించిందని వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ''ఏ స్టడీ ఆన్ కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్ ప్రాక్టీసెస్ ఇన్ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్'' అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని తెలియజేశారు. ఈయనకు ఏపీఎస్‌సీహెచ్‌ఈ వైస్ చైర్మన్, ఆంధ్రా యూనివర్సిటీలోని కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగంలోని డాక్టర్ కట్టా రామమోహన్ రావు గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈయన తన పరిశోధనలో 6 స్కూపస్ పేపర్లు పబ్లిష్ చేశారని తెలియజేసారు. అంతేకాకుండా 15 నేషనల్, ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లలో పాల్గొన్నారని వెల్లడించారు. పీహెచ్‌డీ పట్టా పొందిన ధూళిపాళ్ల విజయకృష్ణను ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.